విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 13, ఏప్రిల్ -2025 4 పేజీలు

కావ్య దెబ్బకు ఖాళీ అవుతున్న ప్రధాన పార్టీలు

ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో భారీ చేరికలు

కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర-కావలి :కావలిలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వినూత్నకార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి ఎమ్మెల్యే సమస్య మీది..పరిష్కారం నాది అనే నినాదంతో అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి.శనివారం వెంగళరావు నగర్ 25వ వార్డులో ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమం 25వ వార్డులో అత్యంత ఘనంగా జరిగింది. వార్డులోని ప్రతి నివాసానికి వెళ్లి స్థాని కులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని వారికి నేనున్నానంటూ భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం కావలిలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీ నాయకులు ఆకర్షితులవు తున్నారన్నారు. నేడు దేవిరెడ్డి ఆదిరెడ్డి,పొలిమేరి మస్తాన్ రెడ్డి దంపతులు,దిండు శ్రీనయ్య, ముత్తు జగదీశ్ రెడ్డి, మరి కొంతమందికి కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. అందరం కలసి మెలసి తారతమ్యము లేకుండా తెలుగు దేశం పార్టీని బలోపేతానికి కృషి చేయాలని ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అందరికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇస్కా విక్రమ్ రెడ్డి, వెంకటేశ్వర నాయుడు, ఎట్లూరి కొండప నాయుడు కరిముల్లా బీబీజాన్ శ్రీనివాసులు రెడ్డి శేషయ్య సుబ్రహ్మణ్యం నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాలలో కృష్ణచైతన్య విజయదుందుభి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: విడుదల చేసిన ఇంటర్మీడియట్-2025 జూనియర్ మరియు సీనియర్ ఇంటర్ ఫలితాలలో కృష్ణచైతన్య విద్యార్థులు అన్ని గ్రూపుల లోను అద్భుతమైన ప్రతిభ కనబరిచారు.సీనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో కె. యామిని (హాల్ టిక్కెట్ నెం: 2518214281) 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి స్టేట్టావర్గా నిలిచింది. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో బి.వి. చరణ్ రెడ్డి యస్. శ్రావణి 1000 మార్కులకు 988 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా హెచ్.యశస్విని , షేక్ గుల్ షన్ ఆరా 987 మార్కులు, పఠాన్ అయేషా, సుధా లాస్య, శశిరేఖ 986 మార్కులు సాధించి సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో కె.స్వాతి శ్రీనిధి (హాల్ టిక్కెట్ నెం: 2518121590) 470 మార్కులు గాను 465 మార్కులు సాధించి స్టేట్ టాపర్గా నిలిచింది.షేక్ సోనియా(హాల్ టిక్కెట్ నెం: 2518 140671) 470 మార్కులు గాను 464 మార్కులు, అలానే డి. స్పం దన (హాల్ టిక్కెట్ నెం:2518127106), పవన్ కుమార్ (హాల్ టిక్కెట్ నెం: 2518113906), వి.వర్షిత (హాల్ టిక్కెట్ నెం:2518122352) విఆర్ లక్ష్మి (హాల్ టిక్కెట్ నెం: 2518139870) 463 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. సి. అంబికా సాయి చేతన (హాల్ టిక్కెట్ నెం: 2518136854), బిందుశ్రీ (హాల్ టిక్కెట్ నెం: 2518134409) 462 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.జూనియర్ ఎంఈసీ విభాగంలో పి. కిరణ్ కుమార్ (హాల్ టిక్కెట్ నెం: 2518114953) 500 మార్కులకు 480 మార్కులులో టాపర్గా నిలిచాడు. అలానే జూనియర్ సీఈసీ విభాగంలో సుమన్ సోలంకీ (హాల్ టిక్కెట్ నెం: 2518130576) 500 మార్కులకు 478 మార్కులతో స్టేట్ టాపర్ గా నిలిచాడు.అలానే జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 460 మార్కులకు పైన 36 మంది విద్యార్థులు, 450 మార్కులకు పైన 79 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో 980 మార్కులకు పైన 19 మంది విద్యార్థులు, 970 మార్కులకు పైన 59 మంది విద్యార్థులు సాధించారు.నెల్లూరు జిల్లాకే పరిమితమైన కృష్ణచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడం గర్వంగా ఉందని విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ ఆర్.వి. కృష్ణారెడ్డి తెలిపారు.అన్ని గ్రూపులలోను స్టేట్ టాప్ మార్కులు సాధించడం కృష్ణచైతన్య విద్యాసంస్థలకు మాత్రమే సాధ్యమని డైరక్టర్ రానా ప్రమోద్ రెడ్డి తెలియజేశారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు డైరక్టర్లు పుష్పగుచ్చాలిచ్చి అభినందించారు. విద్యార్థులకు స్వీట్లు పంచి, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

100 శాతం ఫలితాలను సాధించిన విడవలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ

2

వక్ఫ్‌బిల్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ నిరసన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ముస్లిం సమాజానికి నష్టం కలిగే వక్ఫ్‌బిల్ సవరణ చట్టానికి వ్యతిరేకిస్తూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం ముస్లింలను టార్గెట్ చేస్తూ ముస్లిం సమాజానికి నష్టం కలిగే విధంగా అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు 370 ఆర్టికల్ రద్దు చేయడం, త్రిపుల్ తలాక్ అని బిల్లు తీసుకురావడం, ఎన్ఆర్సి, ఇప్పుడు వక్ఫ్ బిల్ సవరణ చట్టం ఇలా అనేక నల్ల చట్టా లతో ముస్లిం సమాజానికి ఇబ్బందులకు గురిచేసి ఈ దేశం హిందుత్వ దేశంగా మార్చాలని వీళ్ళ యొక్క ప్రయత్నాల్లో భాగమే ఈ వక్ఫ్ సవరణ బిల్లు అయితే వీళ్ళు తీసుకొచ్చే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకం ఈ బిల్లు వెనక్కి తీసుకునే వరకు పోరాటాలు ఆగవు అదేవిధంగా సెక్యులర్ పార్టీలు అయినా టిడిపి, జనసేన పార్టీలు తమ మద్దతును ఉపసంహరించుకోవాలి ఈ రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలుపరచకుండా చూడాలి లేని పక్షంలో ప్రజల నుండి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, నంది పోగు రమణయ్య, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు, సర్దార్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు గౌస్, భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముక్తియర్,సిపిఐనాయకులు ఆదినారాయణ, సుబ్బరాయుడు,మస్తాన్ బాబు,వెంకటేశ్వర్లు, ఆవాజ్ నాయకులు రషీద్ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జియా, షబ్బీర్, మౌలానా అబ్దుల్ అజీజ్ ఖాదర్ బాషా,షాజహాన్‌పాల్గొన్నారు.

అదానీ విద్యా మందిర్ ఇంటర్మీడియట్ ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఇంటర్మీడియట్ పరీక్షల్లో అదానీ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించింది.ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులను ఉద్ధరించే దృక్పథంతో 2023-2024 విద్యా సంవత్సరంలో స్థాపించబడిన ఈ కళాశాల, మొదటి బ్యాచ్‌లోనే 100% ఉత్తీర్ణత రేటును సాధించడం ద్వారా మంచి ఫలితాలను ఇవ్వడం ప్రారంభించింది.22 మంది విద్యార్థులందరూ పరీక్షలను విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. ఖుషి కుమారి ముత్తుకూరు మండలంలో 98% స్కోరుతో కళాశాల టాపర్‌గా నిలిచారు. అదనంగా, ఏడుగురు విద్యార్థులు 90% కంటే ఎక్కువ సాధించారు.

సబ్జెక్టుల వారీగా పనితీరు:

8 మంది విద్యార్థులు గణితంలో 100/100 పరిపూర్ణ మార్కులు సాధించారు

6 మంది విద్యార్థులు భౌతిక శాస్త్రంలో పూర్తి మార్కులు సాధించారు

4 మంది విద్యార్థులు కెమిస్ట్రీలో 100/100 సాధించారు.

ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులు, ప్రిన్సిపాల్ బోధనా సిబ్బందిని ప్రశంసిస్తూ, అదానీ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతి అదానీ మార్గదర్శకత్వంలో అదానీ గ్రూప్ విద్య, వైద్యం మరియు ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు ఇతర అవసరమైన రంగాల ద్వారా పేద ప్రజల జీవితాలను మారుస్తోందని అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు.

ఏకేపీల్ సీఈఓ, విద్యా డైరెక్టర్ శ్రీ జార్జ్ థామస్ చీఫ్ అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ కవిత నాగపాల్ మరియు అదానీ విద్యా మందిర్ ప్రిన్సిపాల్ జె శ్రీనివాస ఖుషి కుమారి, బి దేవి, కె జ్యోత్స్న, ఎన్ స్రవంతి, వందన యాదవ్ ఇతర విద్యార్థులను అభినందించారు.

భూమన టీటీడీపై తప్పుడు ప్రచారం మానుకో.. ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్యే సురేష్ హితవు

విశాలాంధ్ర-ఉదయగిరి :మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోమరణాలపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రపంచవ్యాప్తంగా టీటీడీ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్నారన్నారు. అదో నల్ల రాయి.. దానిమీద చెప్పు విసిరితే ఏమవుతుంది అంటూ.. హిందూ సాంప్రదాయాలు మీద గతంలోనే విమర్శలు చేసి దుష్ప్రచారానికి తెర లేపారన్నారు. రాష్ట్రంలో ప్రశాంతతకు భంగం కలిగించి అలజడి సృష్టించేందుకు టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నా రన్నారు. కోటి మంది దేవతలతో సమానంగా భావించే గోమా తలపై కూడా పనిగట్టుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని తెలిపారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. గోశాలలో వయస్సు పైబడిన ఆవులు, అనేక వ్యాధులతో బాధపడే ఆవులు, డెలివరీ సమ యంలో బాలింత నొప్పులతో సగటున నెలలో 10 ఆవులు చనిపోవడం సర్వసాధారణం అన్నారు. గడిచిన మూడు నెలల్లో వివిధ కారణాలతో 40 ఆవులు మృత్య వాత పడ్డాయన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి ఎక్కడో చనిపోయిన ఆవులను మీడియాకు చూపిస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేయడం దారుణమన్నారు. టీటీడీ పర్యవేక్షణలో గోశాలలో 260 మంది పైగా ఉద్యోగస్తులు పనిచేస్తూ గోవులను సంరక్షించుకుంటూ ఉన్నారన్నారు. గోశాలలోని 2668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుంటే ఆ ఆవులకు జియో ట్యాగ్ తీశారంటూ తప్పుడు విష ప్రచారం చేస్తున్నారన్నారు. నేను నాస్తికుడిని అని స్వయంగా భూమున కరుణాకర్ రెడ్డి ప్రకటించుకున్న విషయం నిజం కాదా, వెంకటేశ్వర స్వామి దేముంది ఒక నల్ల రాయి దానిని పెకిలించి వేస్తానంటూ గతంలో చేసిన వ్యాఖ్యలు నిజం కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఫార్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం టికెట్లు అమ్ముకోవడం డాలర్ల మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా, కోవిడ్ సమయంలో ప్రసాదాలను పక్కదారి పట్టించలేదా.. ఆయన కుమార్తె నేహా రెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా, టీటీడీ ఖజానాను దారి మళ్లించి కమిషన్లు తీసుకున్నది వాస్తవం కాదా, తిరుపతి కొండపై అసత్య ప్రచారాన్ని ప్రోత్సహించి ఏడుకొండలను ఐదు కొండలుగా మార్చి కుట్ర చేసింది నిజం కాదా, అని నిలదీశారు. అవినీతిపరుడైన హరినాథ్ రెడ్డి అనే వ్యక్తి కోసం టిటిడి పై తప్పుడు ప్రచారాలు చేశారా లేదా, అంటూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తీవ్రంగా ప్రతిఘటించారు. మత విద్వేషాలు

2

కృష్ణచైతన్య విజయదుందుబి

(మొదటి పేజీ తరువాయి)

ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బీడీ దీన దయాల్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం మా కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించడంతోపాటు మంచి మార్కులను కూడా తెచ్చుకోవడం జరిగిందని తెలియజేశారు జనరల్ ద్వితీయ సంవత్సరం 100 శాతం ఫలితాలను, ప్రథమ సంవత్సరం 80 శాతం ఫలితాలను అదేవిధంగా ఒకేషనల్ నందు ద్వితీయ సంవత్సరం 97% ప్రథమ సంవత్సరం 90 శాతం ఫలితాలను సాధించడం జరిగినదని ద్వితీయ సంవత్సరం జనరల్ నందు కళాశాల ప్రథమం అక్షయ 909 మార్కులను ఒకేషనల్ నందు కీర్తన 940 మార్కులను అదేవిధంగా ప్రథమ సంవత్సరం జనరల్ నందు ప్రథమం తేజ382 మార్కులు ఒకేషనల్ నందు హాజీరా 469 మార్కులను సాధించడం జరిగినదని, ఇంటర్ విద్యార్థుల కొరకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఉచిత పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం సంకల్ప ప్రోగ్రాం లు విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడానికి ఎంతగానో దోహదపడ్డాయి అని తెలియజేయడం జరిగింది ఉత్తమ ఫలితాలు సాధించినటువంటి విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

తప్పుడు ప్రచారం మానుకో.. ప్రశాంతిరెడ్డి, ఎమ్మెల్యే సురేష్ హితవు

(మొదటి పేజీ తరువాయి)

రెచ్చగొడుతూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి పై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

భూమన అసత్య ప్రచారాలను మానుకో.. ప్రశాంతి రెడ్డి హితవు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగించాలని ప్రయత్నించిన వారెవరైనా ఆ దేవదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదని టిటిడి పాలక మండలి సభ్యురాలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హితవు పలికారు. వృద్ధాప్యం కారణంగా టిడిడి గోశాలలో గోవుల సహజ మరణాలపై దుష్ప్రచారం చేస్తున్న వైసిపి నాయకుల వాఖ్యలను ఆమె ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. టిటిడి గోశాలలో 100 ఆవులు చనిపోయాయన్న కరుణాకర్ రెడ్డి మాటలు పచ్చి అబద్ధాలన్నారు. ఎక్కడో చనిపోయిన గోమాతల ఫోటోలను మార్ఫింగ్ చేసి టిడిడి గోశాలపై దురుద్దేశాలు ఆపాదిస్తున్నారని ఆమె మండి పడ్డారు. కోటి మంది దేవతలకు సమానమైన గోమాతలపై దుష్ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. టిటిడి గోశాలలో గోవుల పరిరక్షణ సంరక్షణ కోసం దాదాపు 260 మంది పని చేస్తుంటారని, వృద్ధాపం కారణంగా గోవుల సహజ మరణాలు సర్వ సాధారణ విషయమని ఇందులో భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారాలు చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించే వారిపైచట్టపర మైన చర్యలు తీసుకోవాలని ప్రశాంతి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అసత్య ప్రచారం చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర : కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని, మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేపట్టారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వృద్ధాప్యం కారణంగా టిడిడి గోశాలలో గోవుల సహజ మరణాలపై దుష్ప్రచారం చేస్తున్న కరుణాకర రెడ్డి వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. టిటిడి గోశాలలో 100 ఆవులు చనిపోయాయన్న కరుణాకర రెడ్డి మాటలుపచ్చి అబద్ధాలన్నారు. ఎక్కడో చనిపోయిన గోమాతల ఫోటోలను మార్ఫింగ్ చేసి టిడిడి గోశాలపై దురుద్దేశాలు ఆపాదిస్తున్నారని మండి పడ్డారు. కోటి మంది దేవతలకు సమానమైన గోమాతలపై దుష్ప్రచారం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. టిటిడి గోశాలలో గోవుల పరిరక్షణ సంరక్షణ కోసం దాదాపు 260 మంది పని చేస్తుంటారని, ఇందులో భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గోవుల సహజ మరణాలపై అసత్య ప్రచారాలు చేస్తూ టిటిడి ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బిజెపి పల్లెకి పోదాం

విశాలాంధ్ర -ముత్తుకూరు : బిజెపి కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు మండలంలోని పంటపాలెం, మామిడిపూడి, నేలటూరు పంచాయతీలలో జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీపారెడ్డి వంశం రెడ్డి, జిల్లా కార్యదర్శి యశ్వంత్ సింగ్, జిల్లా నాయకులు రాజేష్ ల ఆధ్వర్యంలో పల్లికి పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశీలించడం, పురాతన అయోధ్య రామ మందిరం కు వెళ్లిన వారిని, బిజెపి నాయకులను సన్మానించడం, నేలటూరు మామిడిపూడి గ్రామాలలో ఉన్న ఆలయాలను స్వచ్ఛభారత్ లో భాగంగా పనులు చేయడం, బూత్ కమిటీ సభ్యులతో చర్చలు జరపడం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు బిజెపి మండల కార్యదర్శి వేళ్ళపాలెం సంపత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వేలపాలెం సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకట రమణయ్య నాయుడు, సీనయ్య, సాయి, చంద్ర, బంగారు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ పై భూమన వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర - కందుకూరు: విఖ్యాత తిరుమల తిరుపతి దేవస్థానం పై భూమన కరుణాకర్ రెడ్డి వెంకన్న భక్తుల మనోభావాలు దెబ్బతినేలా గోవులు మృతి చెందాయని , మాట్లాడడం అహేతుకమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గతంలో వెంకన్న నల్లరాయని మాట్లాడిన ఈ ప్రబుద్ధుడు ఇప్పుడు టీటీడీలో ఏదో జరిగిపోతుందని హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ప్రెస్ మీట్ లో కల్పిత గాధలు వివరించడం సమంజసం కాదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలోఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, భూమన కరుణాకర్ రెడ్డి వెంకన్న ఓ నల్ల రాయని గతంలో సంచలనాత్మక వ్యాఖ్యలు చేసిన ఆ పెద్దమనిషిని వైకాపా ప్రభుత్వం టిటిడి చైర్మన్గా నియమించడం బాధాకరమన్నారు. భూమన ఇప్పుడు టిటిడిలో ఏదో జరగరానిది జరిగిపోతుందని, లేనిపోని అభూత కల్పనలతో మాట్లాడడం సబబు కాదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ లడ్డు కల్తీ విషయం ప్రపంచానికి తెలియంది కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో తిరుమల తిరుపతి దేవస్థానములు కొత్త శోభన సంతరించుకున్నాయని, ప్రస్తుత టీటీడీ చైర్మన్ నాయుడు తన శక్తి వంచన లేకుండా టిటిడి అభివృద్ధి కోసం పని చేస్తున్నారని, ఇంటూరి చెప్పారు. తమ ముఖ్యమంత్రి నిబద్ధత ఉన్న నాయకుడు కాబట్టే టిడిపి కార్యకర్త కిరణ్ పై చర్యలకు వెనువెంటనే ఆదేశాలు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు. కిరణ్ పై వైసీపీ ఎంపీ దాడికి పూనుకోవడం వారి దుందుడుకు స్వభావానికి నిదర్శనం అన్నారు . మాజీ ముఖ్యమంత్రి జగన్ అనంతపురంలో పోలీసులను కించపరిచేలా మాట్లాడిన విధానాన్ని ఎమ్మెల్యే ఇంటూరి తప్పు పట్టారు. ఈ నియంతృత్వ విధానాల వల్లే ప్రజలు 11 సీట్లకు వైసీపీని పరిమితం చేశారని, రాబోయే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కు వైసిపి పరిమితం అవుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జోస్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15.వ ఆర్థిక సంఘం నిధులు.. ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు పరిపూర్ణంగా ఉపయోగించి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న విధానం ప్రజలకు తెలియంది కాదన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని, పోలవరం వృధా నీరు రాయలసీమ మెట్ట ప్రాంతాలకు తరలించి సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. అనంతరం15. మందికి ?.20. 52 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరిఅనంతరం ఆయన 15. మంది లబ్ధిదారులకు ?.20.52 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న సీఎం ఆర్ఎఫ్ నిధులు దశలవారీగా ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ఇంటూరి ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, జనిగర్ల నాగరాజు, సిహెచ్ కొండయ్య, రఫీ, బెజవాడ ప్రసాద్, ఆర్ మాల్యాద్రి, వడేళ్ల రవిచంద్ర పాల్గొన్నారు.

మాకు అన్యాయం జరిగింది. మాదాల కుటుంబ సభ్యుల ఆవేదన

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డు కూడలి లోఉన్న స్థల వివాదం రోజురోజుకీ ముదురి పాకాన పడుతుంది అందరూ అధికారపక్షమైనా ఎందుకు వివాదం పెరుగుతుందో ఎవరికి అంతు చిక్కని చిదంబర రహస్యంగా శుక్రవారం మాదాల కుటుంబ సభ్యులు ఆ స్థలాలకు సంబంధించిన వ్యక్తులు పత్రిక సమావేశం నిర్వహించి తమకు జరుగుతున్న అన్యాయం గురించి విలేకరులకు వివరించారు ఈ సందర్భంగా మాదాల మోహన్ రావు మాట్లాడుతూ తమకు ఓటు హక్కు వచ్చిన దగ్గర్నుంచి టిడిపికే మద్దతు తెలుపుతూ ఉన్నామని అన్నారు ఈ స్థలం కష్టపడి సంపాదించుకున్నామని అన్నారు షాడో ఎమ్మెల్యే ఆయన అడిగిన నగదు ఇవ్వలేదని మాపై కక్ష పెంచుకున్నారని ఆరోపించారు ఎప్పుడు మేము అభివృద్ధికి అడ్డు కాదని చట్టం ప్రకారం అమలు చేయాలని ఆయన అన్నారు పామూరు రోడ్డు కూడలిలో అభివృద్ధి సంతోషమని కానీ మా కుటుంబం పైనే కక్ష సాధింపు ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో పామూరు రహదారి మలుపు వద్ద సర్వే చేస్తామని తమకు నోటీసులు అందజేయ గానే హైకోర్టులో డిప్యూటీషన్ దాఖలు చేశామని సంబంధిత మున్సిపల్ అధికారులు సర్వేలతో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని అనంతరం తమకు నోటీసుల అందజేశారు అని అందుకని మేము అభివృద్ధి సరే సర్వే సక్రమంగా జరగలేదని ఎల్ షేప్ లో సర్వే జరిగిందని తమకు అన్యాయం జరుగుతుందని అన్నారు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం 30 సంవత్సరాలు ఆ స్థలము ఉంటే వారికి హక్కు లభిస్తుందని ప్రభుత్వ అభివృద్ధికి అవసరం అయితే స్థలం ఇవ్వటానికి సిద్ధమని అయినా కక్ష సాధింపులో భాగంగానే తమపై నిరంతరం ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు మున్సిపల్ కమిషనర్ సర్వే అధికారులకు సహకరిస్తున్నామని అయినా తమకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు సర్వే ఏవిధంగా చేస్తున్నారని ప్రశ్నించిన సమాధానం సక్రమంగా లభించడం లేదని ఆరోపించారు మున్సిపల్ కమిషనర్ సైతం తమకు సరైన సమాధానం ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఒకసారి పైనుండి ఒత్తిడి వస్తుంది అని పేర్కొంటున్న వివరాలు అన్న చేయటం లేదని ఆరోపించారు మేము టిడిపి కాదా చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న సమయంలో హైదరాబాదు నగరంలో 52 రోజులు నిరసన కార్యక్రమం చేపట్టామని వారం రోజులు జైల్లో ఉన్నామని అన్నారు అర్ధరాత్రి నోటీసులు అందజేస్తారా ఈ విషయం పై నోటీసులు అందజేసిన వ్యక్తులను ప్రశ్నించగా మీరు సంతకం పెట్టండి మేము సంతకం పెట్టము అధికారులు చెప్పారు అని ఆవేదన వ్యక్తం చేశారు ఈ అంశంపై కమిషనర్ను ప్రశ్నించగా మా వారు సంతకాలు పెట్టరు మీరు పెట్టండి అని ఈ అంశంపై రాష్ట్ర సర్వే ఐఏఎస్ అధికారికి మేము చట్టాలను గౌరవిస్తామని అభివృద్ధికి మేము అడ్డు కాదని మోహన్ రావు పేర్కొన్నారు మాదాల రవీంద్ర మాట్లాడుతూ నేను స్వచ్ఛమైన టిడిపి కార్యకర్తని అనే ఇంటూ రాజేష్ వైపు ఉన్నానని నా స్థలం వివాదంలోకి తీసుకు వస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్ని ఉన్నా నేను స్వచ్ఛమైన టిడిపి కార్యకర్తలని మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో మా వార్డులో 450 మెజార్టీ టిడిపికి లభించింది అని ఆయన పేర్కొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో వినాయక జూనియర్ కాలేజి విద్యా ర్థుల విజయ దుందుభి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని వినాయక జూనియ ర్ కళాశాలలో విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 2024-25 సవత్సరంలో రాపూరు మండలంలో ఇంటర్మీడి యట్ ఫలితాలులో రెండవ సంవ త్సరం 56 మంది విద్యార్థులకు గాను 53 మంది విజయం సాధిం చారు. వారి లో రెండవ సంవత్సరం రేవురు చరణ్ తేజ (ఎస్ ఆర్ ఎం పి సి) 950/1000, మెంట వెంకటరమ ణయ్య (ఎస్ఆర్ఎంపిసి) 949/ 1000, ప్రథమ సవత్స రం పట్టాన్ జాస్మిన్ (జె ఆర్ ఎంపిసి) 444/ 470 మండల స్థాయిలో విజ యం సాధించారు. విద్యార్థులందరికి కళాశాల కరస్పాండెంట్ కయ్యూరి.మొరళీ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ వై.పవన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

జీవోలు తక్షణమే విడుదల చేయాలి

-ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఆశా వర్కర్స్ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేసిన నమ్మె కాలంలో ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులతో కుదుర్చుకున్న ఒప్పందాల కు సంబంధించిన జీవోలు కూటమి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో మే 1వ తేది నుంచి ఆశా వర్కర్లు దశల వారి పోరాటాలు చేసేందుకు సిద్ధమౌతున్నామని ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.దనలక్ష్మి పేర్కొన్నారు. శనివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఆశా వర్కర్స్‌యూనియన్ జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఆశా వర్కర్స్ స్కీం ఏర్పడి 20సంవత్సరాలు పూర్తియిన సందర్భాన్నిపురస్కరించుకోని ఆశా వర్కర్స్ యూనియన్ సాధించిన విజయాలు.. ఎదుర్కోవాల్సిన నవాళు అన్న అంశంపై జిల్లా స్థాయి నదన్సు నిర్వహించారు. ఈ నదస్సుకు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మిముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఏఎన్ఎంలు పతి చిన్న విషయంలో ఆశాలను చిన్నచూపు చూస్తూ మానసికంగా వేదించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఆశా వర్కర్లపై ఏఎన్ఎంల వత్తిడి ఎక్కువగా ఉంటుందనిన్నారు. నమోదు చేసుకోవాలని ప్రభుత్వమే చెబుతున్నా.. అధికారులు మాత్రం ఆశాలు సరికొత్తగా 24 రికార్డులు ఏర్పాటు చేయాలని మాట్లాడటం సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను అ మలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కె. లక్ష్మి టి.వసుందర, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ సికె మస్తాన్బీ, రేణుక. రాజేశ్వరి, దిల్షార్. కె. దనమ్మ, కె. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సునీత

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. శనివారం వలేటివారిపాలెం మండలంలో సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకుసూపెర్వైజర్ సునీత ఆధ్వర్యంలో కొండారెడ్డిపాలెం అంగన్వాడీ సెంటర్ లో 7వ పోష్టికాహార పక్షోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, తీసుకోవలసిన పౌష్టికాహారంపై, కాంప్లిమెంటరీ ఫీడింగ్ 6 నెలల్లో సురక్షితమైన్స్, తగినంత మోతాదులో, సముచితమైన కాంప్లిమెంటరీ ఆహారాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పోషన్ అభియాన్ అనేది పిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పిల్లల్లో వచ్చే రక్తహీనతను పోగొట్టేందుకు పోషకాలతో కూడిన పదార్థాలను సక్రమంగా అందించాలని కోరారు. అనంతరం పిల్లలకి అన్నప్రాసన ర్యాలీ నిర్వహించటం జరిగినది ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ సునీత, పాఠశాల హెచ్ యం మన్నం మాధవరావు, అంగన్వాడీ కార్యకర్తలు బీవీ రవణమ్మ, మల్లిక, గోవిందమ్మ, సుజాత, విజయ, పద్మ, కోటేశ్వరమ్మ, ఆయా అంజమ్మ, తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో చుండి ఆదర్శ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : 2025సంవత్సరంలో విడుదలైన ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో వలేటివారిపాలెం మండలంలోని చుండిఆదర్శ పాఠశాల కళాశాలవిద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంపీసీ విభాగంలో 967/1000 ప్రగడ మహాలక్ష్మి ఉత్తమ ప్రతిభ కనబరిచినదని అన్నారు. అదేవిధంగా సీఈసీ విభాగంలో 853/1000 ఎన్. సంజీవిని ఉత్తమ ప్రతిభ కనపరిచినదని అన్నారు. ద్వితీయ సంవత్సరం పరీక్ష రాచిన విద్యార్థులు 33 కాగా సాధించిన విద్యార్దులు 25,75% శాతం ఉత్తీర్ణతసాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం 40 విద్యార్డులు పరీక్ష రాయగా 24 మంది విద్యార్డులు ఉత్తీర్ణత సాధించి 69%శాతం ఉత్తీర్ణతసాధించినట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు.

యజ్ఞయాగాలతో సమాజానికి మేలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : యజ్ఞయాగాలు చేయడం వలన అంతామంచే జరుగుతుందని, నెల్లూరు జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ అభిప్రాయం వ్యక్తం చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అగ్ని, వన్నియకుల క్షత్రియుల రుద్రవన్నియ మహారాజు జయంతి సందర్భంగా శుక్రవారం జంబుమహర్షి మహాయాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక మూలాపేటలోని శ్రీకృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో యాగాన్ని శాస్రోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. మూలవర్లలైన ద్రౌపది అమ్మవారి ఉత్సవ మూర్తులకు విశేష అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అగ్ని, వన్నియకులక్షత్రియుల మూలపురుషుడు రుద్రవన్నియ మహారాజు అని తెలిపారు. ఆ మహారాజు జయంతి సందర్భంగా యాగాన్ని వైభవంగా నిర్వహించామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి జయంతి సందర్భంగా తమ సంఘం ఆధ్వర్యంలో మహాయాగాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యుల శ్రీధర్, కే.ఆనంద్, సిహెచ్.కామేశ్వరరావు, వి.దిష్యంత్, ప్రసాద్, కే.శరత్చంద్ర, సహాయ కార్యదర్శి జి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

ఏఎంసీ ప్రమాణ స్వీకారానికి 46 మందిని తరలించిన మైనార్టీ నేత

విశాలాంధ్ర -మనుబోలు: వెంకటాచలంలో ఏఎంసి ప్రమాణ స్వీకారానికి మనుబోలు మండల అక్కంపేట టిడిపి మైనార్టీ నేత అమీర్ భాష ఆటోలు ఏర్పాటు చేసి 46 మందిని తరలించారు. ఆయన టిడిపి కార్యక్రమాలు వైవిధ్యంగా నిర్వహిస్తూ అందరిని ఆకట్టుకుంటున్నారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి తో మాట్లాడి అక్కంపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడమే కాకుండా పార్టీ కార్యక్రమాలు చురుకుగా చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. గతంలో ఇటీవల రంజాన్ సందర్భంగా చీరలు పంపిణీ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసి పేదలను ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా పార్టీ మునుగడ ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ ముందుకెళ్తున్నారు. ఆయనతోపాటు నీటి సంఘం అధ్యక్షులు కోదండరామిరెడ్డి, వేణు సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మనుబోలుకు కృషి చేసే ప్రతి నాయకుడు కార్యకర్తకు ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రాధాన్యత ఇస్తూ వారికి న్యాయం చేస్తూ వస్తున్నారు. అక్కంపేట గ్రామంలో సిసి రోడ్లు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా గ్రామ టిడిపి నాయకులు కృషి చేస్తున్నారు. ఇటీవల అమీర్ భాష చేపట్టిన పార్టీ కార్యక్రమాలను చూసి సోమిరెడ్డి శభాష్ అని మెచ్చుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనా పార్టీ మ కృషి చేస్తున్న అమీర్ భాషా లాంటి వ్యక్తులను ప్రోత్సహించడం ఎంతైనా అవసరం.

ఉమామహేశ్వరపురంలో అళహరి సుధాకర్ విస్తృతపర్యటన

విశాలాంధ్ర-కావలి : కావలి నియోజకవర్గం, బోగోలు మండలం, ఉమామహేశ్వరపురం గ్రామ పంచాయితీలో జనసేన నాయకుల ఆహ్వానం మేరకు ఇంచార్జ్ అళహరి సుధాకర్ విస్తృతంగా గ్రామములో పర్యటించి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నా దృష్టికి తీసుకు వచ్చిన ముఖ్య విషయాలు, గ్రామములో భూకబ్జాలు, తాగునీటి సమస్య, ప్లాంట్ ఉన్న ఒకరోజు కూడా పనిచెయ్యక పోవడము, 4 గ్రామాలు వారు వాడుకునే మంచినీటి బావి చుట్టూ ఉన్న భూమి కబ్జా చేసి పంట కోసం వాడిన మందులు భావి నీరు కలుషితము అవడము, అంగన్వాడీ స్కూల్ బిల్డింగ్ మధ్యలోనే ఆపేసిన వైనం, డ్రైనేజీ లేక రోడ్లమీద నీరు నిల్వలు మరీ ముఖ్యంగా పాలెం వారికి శ్మశానానికి వెళ్ళడానికి దారి లేకపోవడం ఇలాంటి అనేక అంశాలు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు అని, ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు సుబ్బయ్య కూడా పాల్గొన్నారని, ఉమామహేశ్వరపురం వాసులకు జనసేన పార్టీ తరుపున భరోసా ఇచ్చానన్నారు. ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామపంచాయితీ శాఖలో కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులు నేరుగా గ్రామాభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని తప్పక వారి దృష్టికి తీసుకువెళ్లి త్వరలో మీ గ్రామ సమ స్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షుడు వెంకటేష్, మత్స్యకార కార్యదర్శి శ్రీను, కో ఆర్డినేటర్ బాలు, అగస్టీన్, రాము, మత్స్యకార ప్రెసిడెంట్ రవి, యాలపల్లి శ్రీనివాసులు మండల కార్యదర్శి, చైతన్య, రామచంద్రయ్య, అబ్దుల్ రహీం, ప్రభు దాస్, మస్తాన్, వెంకటేశ్వర్లు, నాగరాజు, మోహన్, నవీన్, శ్రీనయ్య, మరియు మత్యకార కమిటీసభులు శివ, ఏడుకొండలు, బాబు, రాజేశంద్ర ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

గాలిగోపురంపై కలిశాన్ని ప్రతిష్టించిన అధికారులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం మాలకొండలో ఇటివల కాలంలో గాలిగోపురంలో ఉన్న ఐదు కలశములలో ఒక కలశము ప్రమాదవశాత్తు విచ్చిన్నం అయ్యింది. దీంతో మరల పునరుద్ధరించి శనివారంశ్రీ పాంచరాత్ర శాస్త్ర విధానంగా ఆగమ పండితులు విక్కిరాల లక్ష్మీ నరసింహాచార్యులు, వేద పండితులు, దేవస్థానం అధికారుల అధ్వర్యంలో శాస్త్రోక్తంగా వాస్తు, శాం, ఇతర హెూమములు నిర్వహించారు. తిరిగి కలశమునకు శుద్ధి కార్యక్రమములు, సంప్రోక్షణ నిర్వహించారు. కలశమునకు పునః శక్తిని అందించి యధాస్థానములో ప్రతిష్టించదం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఉపకమీషనర్, ఆలయకార్య నిర్వాహనాధికారి సాగర్ బాబు, పండితులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమం శనివారం మండలంలోని మల్లూరు పంచాయతీ కుమ్మర మిట్ట అంగన్వాడీ కేంద్రం లో జరిగాయి. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుబ్బమ్మ మాట్లాడుతూ పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈనెల 8వ తేది నుండి 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆమె తెలిపారు. పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని దీనిని కాంప్లిమెంటరీ ఫీడింగ్ అంటారన్నారు. బిడ్డకు సురక్షితమైనంత మోతాదులు సముచితమైన కాంప్లిమెంటరీ ఆహారాన్ని ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అలాగే పౌష్టికాహారం అంటే ఏమిటి, ఏ కూరలు, కాయలు పండ్లలో పోషక విలువలు ఉంటాయన్న విషయాన్ని తల్లులకు కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు సులోచనమ్మ, జ్ఞాన ప్రసూన, సుధా మాధవి, లక్ష్మీ ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి శనివారం ఆదాయం రూ.14,07,603

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్చించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు. ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానానికి రూ.14,07,603 ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్య నిర్వాహనాదికారి. కె. వి.సాగర్ బాబు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ,8,650లు, కుంకుమార్చన ద్వారా రూ21,240లు , తలనీలాల ద్వారా రూ 42,925 లు, వాహన పూజలద్వారా రూ.3,440 , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.3,31,800లు , స్థల పురాణం ద్వారా రూ.1,000 లు, రూముఅద్దెలు ద్వారా రూ.33,410కవర్లు ద్వారా రూ.8,400, లడ్డూ ప్రసాదం ద్వారా రూ,2,47,080లు, అన్న ప్రసాదముద్వారా రూ 2,80,658రూపాయలు, ఇతర విరాళాలు ద్వారా రూ.4,15,000 , వివాహముల ద్వారా వచ్చిన ఆదాయం. 14,000లు, మొత్తం రూ.14,07,603 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.వి.సాగర్ బాబు తెలిపారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా అడుగులు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జూనియర్, సీనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు వీరేపల్లి మోడల్ స్కూల్‌లు కరేడులోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభుత్వ కళాశాలల సైతం కార్పొరేట్ కళాశాల ఏమాత్రం తీసుకో అనే విధంగా ఉత్తమ ఫలితాలను సాధించారు ముఖ్యంగా ఉలవపాడు లోని జూనియర్ కళాశాల ,96 % వీరేపల్లి మోడల్ స్కూల్ లో 83% కరేడు లోని కేజీబీవీ నందు 100 % ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

పంచాయతీ నిధులతో రెండవ వార్డులో సిమెంటు రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు టౌన్ రెండవ వార్డులో పంచాయతీ నిధులతో ఉర్దూ పాఠశాల నుండి మసీదు ప్రహరీ గోడ వరకు సిమెంటు రోడ్డు పనులను ప్రారంభించారు. ఎంఎల్ఏ కురుగొండ రామకృష్ణ ఆదేశాల మేరకు రాపూరు టిడిపి మండల అధ్యక్షులు వేంకటేశ్వర రెడ్డి, టిడిపి పట్టణాద్యక్షులు కోటి నాయుడు సహకారంతో రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో టిడిపి ఎస్సీసెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పచ్చిగళ్ళ రత్నం, వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఎస్ కె అహ్మద్ బాషా, తెలుగుదేశం పార్టీ పట్టణ యువత అధ్యక్షులు షేక్ సికిందర్, తెలుగుదేశం పార్టీ మండల మైనార్టీ కార్యదర్శి సయ్యద్ ఫైరోజ్, భూపతి జతరామయ్ జయరామయ్య తదిరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశాలకు గడువు పొడిగింపు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని పోలినేనిపాలెం కేజీబీవీ పాఠశాలలో 11,12 తరగతుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 21వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ గోవర్థిని శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తులను ఏపీ కేజీవీ. ఏపీసీఎఫ్ ఎస్ ఎస్. ఇన్ వెబ్ సైట్ లో మాత్రమే చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు కేజీబీవీ పాఠశాలలో సంప్రదించాలన్నారు.

తోకల వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర-కందుకూరు: హైదరాబాదు చందానగర్‌లో కందుకూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు తోకల నరసింహం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

రెండు బైకులు ఢీ : వ్యక్తి మృతి

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అడుసుమల్లి వెంకట రమణయ్య (65) బైకుపై తోటల చెరువుపల్లి వెళ్ళు దారిలో ప్రయాణిస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో వెంకట రమణయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం కొరకు నెల్లూరు వెళుతుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు ఆయన బంధువులు తెలిపారు.

వక్ఫ్‌బోర్డు బిల్లును రద్దు చేయాలని కందుకూరులో సిపిఐ నిరసన

విశాలాంధ్ర -కందుకూరు : సిపిఐ జాతీయ సమితిపిలుపు మేరకు కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమీపంలో సిపిఐ శ్రేణులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు మాట్లాడుతూ ఒకే ఒక నినాదం ముందుకు తీసుకువచ్చారు. దేశ ఐక్యతకు సమైక్యతకు ముప్పుగా మారే వర్ఫ్బ బోర్డ్ బిల్లును రద్దు చేయాలని పాత బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. మనువాద మూలాలపై ఏర్పడిన బిజెపి భారతదేశాన్ని హిందూ రాజ్యాంగా చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆ కుట్రలో భాగంగానే నూతన వక్ఫ్ బోర్డు బిల్లును అమలు చేయాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అనేక కులాలు, మతాలు భిన్నత్వంలో ఏకత్వం ఉన్న భారతదేశంలో ఐక్యతకు ఇలాంటి బిల్లులు అడ్డుగోడగా నిలిచే ప్రమాదం ఉందని అన్నారు. నూతన వక్ఫ్ బోర్డు బిల్లు వలన విలువైన భూములు బడా బాబులకు అప్పగించేందుకే కుట్రలు జరుగుతున్నాయని కుట్ర జరుగుతుందని ప్రతి ఒక్కరు అర్థం చేసుకొని ఐక్యంగా ఉద్యమించి బిల్లు రద్దయ్యే వరకు ఒకే మాట ఒకే బాట ఓకే అడుగుగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపు ఇచ్చారు. జాషువా సాహితీ సంస్థ అధ్యక్షులు ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ ఇలాంటి అరాచక బిల్లును అడ్డుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని దేశవ్యాప్తంగా వాము పక్షాలు చేస్తున్న పోరాటానికి మద్దతుగా దళిత బహుజన ప్రజా సంఘాలు పాల్గొని ఉద్యమిస్తున్నాయని ప్రతి ఒక్కరు ఆలోచించే దేశ సమైక్యతకు ఐక్యతకు అవరోధంగా మారే ఇలాంటి బిల్లు రద్దయ్య వరకు ఉద్యమించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎర్రం శెట్టి ఆనందమోహన్, ఆదినారాయణ, బాల బ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవ రావు, కోటేశ్వరరావు, మహిళ సమాఖ్య కోశాధికారి ఇంద్రజ, బ్రహ్మానందం, జిలానిపాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో నెల్లూరు జిల్లా కావలి టౌన్ ఫస్ట్

విశాలాంధ్ర-కావలి : వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థినిలు నిలిచారు. సీనియర్ ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులు ఎంపీసీలో మొదటి నాలుగు ర్యాంకులు కే. హరిత, సౌమ్య,ఎన్ వి.సంధ్యన, వీవీఎస్ "సిరి జాహ్నవి" కైవసం చేసుకోవడం జరిగింది. ప్రముఖ ఆర్యవైశ్య నేత వేములసునీల్ కుమార్తె "వేముల సిరి జాహ్నవి" 988 మార్కులను సాధించి మంచి ప్రతిభను కనబరిచినందుకు వారి తల్లిదండ్రులు, కళాశాల అధ్యాపకులు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు తటవర్తి రమేష్,మరియు ఆర్యవైశ్య ప్రముఖుల, బంధుమిత్రులు, వేముల "సిరి జాహ్నవి"ని అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

భూసమేత లక్ష్మీ కాంతస్వామి కళ్యాణోత్సవంలో కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి :కావలి పట్టణంలోని విష్ణాలయంలో శ్రీ భూసమేత శ్రీ లక్ష్మీ కాంతస్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి..శుక్రవారం రాత్రి జరిగిన స్వామి వార్ల కల్యాణ మహోత్సవంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వార్ల ఆశీస్సులు తీసుకున్నారు. బ్రోచర్‌ను ప్రారంభించిన కావలి శాసనసభ్యులు ఈ కార్యక్రమానికి సంబంధించి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

కొత్తపల్లిలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు..

శ్రీరాముని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు.కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీరామనవమి ఉత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని..రామాలయం..శివాలయం దేవస్థానాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీరాముని దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో వర్ధిల్లాలన్నారు.ఎలక్షన్‌లో నాకు అండగా నిలబడిన గ్రామం కొత్తపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తా.కొత్తపల్లి, సిరిపురం,చలంచర్ల గ్రామ చెరువులకి సోమశిల నీళ్లు తేవటమే నా ధ్యేయమని హామీ ఇచ్చారు.

సమస్యల పరిష్కారమే ఇంటింటికీ ఎమ్మెల్యే లక్ష్యం : కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి :సమస్యల పరిష్కారమే ఇంటింటికీ ఎమ్మెల్యే లక్ష్యమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "సమస్య మీది పరిష్కారం నాది" అనే నినాదంతో చేపట్టిన "ఇంటింటికీ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శనివారం కావలి పట్టణంలోని 25 వ వార్డులో ఆయన పర్యటించారు. వార్డులోని ప్రతి వీధిలో పర్యటించిన ఆయన ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తీర్చగల సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ స్థంబాల మార్పునకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇల్లు లేని వాళ్ళు, పెన్షన్ రాని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ప్రతి సమస్యకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టీడీపీ జెండా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే తాను వచ్చి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజలు కూడా తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. 1978 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వెంగలరావు ఆదర్యంలో ఇక్కడ ఇళ్లపట్టాలు ఇవ్వడం జరిగిందని, కానీ కొన్ని స్థలాలు మాత్రం మామూలుగా ఉన్న, మరికొన్ని స్థలాలు మాత్రం 22ఏ లో ఉన్నాయని వివరించారు. ఎక్కడైతే డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యవస్థంగా ఉండి డ్రైనేజ్ల డ్యామేజ్ అయి ఉంటాయో, సిమెంట్ రోడ్లు ఎక్కడైతే డామేజ్ అయి ఉంటాయో వాటన్నిటిని కూడా రిపేర్లు చేసి రోడ్లన్నీ కూడా బాగా ఉండేటట్టు చేయడమే లక్ష్యమన్నారు. ఎండాకాలం కాబట్టి ప్రజలందరికీ మంచి నీరు అందేలా చూడటం, అందుకోసం ప్రతి ఇంటికీ మంచి నీటి కుళాయి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, మున్సిపల్ డిఈ సాయి రాం, వివిధ శాఖల అధికారులు, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

గ్యాస్ లీకేజీ ఘటనపై ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరా

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:తోటపల్లి గూడూరు మండలం వరకవిపూడి పంచాయతీ పరిధిలోని అనంతపురంలో ఉన్న వాటర్ బేస్ రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంటు అమ్మోనియా గ్యాస్ లీకైన ఘటనపై సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరా తీశారు. అధికారు లతో పాటు టీపీ గూడూరు మండల టీడీపీ నాయకుల ద్వారా సమా చారం తెలుసుకున్న సోమిరెడ్డి గ్యాస్ లీకేజీ ప్రభావం స్వల్పమేనని,అది కూడా ప్లాంటు వరకే పరిమితమైందని, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదని నేతలు వివరించారు. అమోనియా గ్యాస్ ప్రభావంతో అస్వస్థతకు గురైన వాటర్ బేస్ కంపెనీ ఉద్యోగులు, కార్మికులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సోమిరెడ్డి అలాగే వారికి అవసరమైన మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర -మనుబోలు: స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మనుబోలు ఎస్.ఐ.రాకేష్ చేతుల మీదుగా అందించారు.

విజేతల వివరాలు:బాలుర ఉన్నత పాఠశాల నుండి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో వరుసగా ఫౌజియా, రాకేష్,వెంకటాద్రి గెలుపొందగా, బాలికల పాఠశాల నుండి శ్రీలత, కృతి హర్షిత ,మధుహసిత గెలుపొందారు. ఈ సందర్భంగా ఎస్సై రాకేష్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని దానికి పునాది పాఠశాల స్థాయి నుండి ప్రారంభించాలని తెలియజేశారు. బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఎం. రాదయ్య మాట్లా డుతూ చాలా బిజీ షెడ్యూల్లో కూడా పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసిన ఎస్సైకి ధన్యవాదాలు తెలియజేశారు.

ఎట్టకేలకు తారు రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర కథనం.. స్పందనకు వందనం

విశాలాంధ్ర-వరికుంటపాడు :మండలంలోని విరువూరు గ్రామం నుంచి పామూరుకు వచ్చే (పామూరుకు దగ్గర, అల్లు శీను వెంచర్ దగ్గర) ఆర్ అండ్ బి రోడ్డులో ఉన్న పాత రోడ్డును తీసివేసి తారు రోడ్డు వేసే క్రమంలో పాత రోడ్డును పూర్తిగా తొలగించి అందులో చిన్న కంకర చిప్స్ వేసి సుమారు 6 నెలల పాటు అలాగే వదిలి వేశారు. వాహనదారులు గడిచిన ఆరు నెలలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ రోడ్డు విషయంపై రెండు రోజుల కిందట విశాలాంధ్ర దినపత్రికలో ఉన్న రోడ్డు పాయే... కొత్త రోడ్డు రాకపోయే అనే కథనం ప్రచురితమైంది. ఈ వార్త సంబంధిత అధికారులకు చేరడంతో కేవలం రెండు రోజుల వ్యవధిలోనే తారు రోడ్డు నిర్మించారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులు విశాలాంధ్ర దినపత్రికకు, వరికుంటపాడు విశాలాంధ్ర దినపత్రికవిలేఖరి చంద్రను అభినందించారు.

గుడ్లూరులో బజాజ్ షోరూం నూతన ప్రారంభం

విశాలాంధ్ర -గుడ్లూరు : స్థానిక సినిమాహల్ సెంటర్లో బజాజ్ షోరూంను గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగారవు, ఎస్ఐ వెంకట్రావు శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెంటర్లో మండల, పరిసర ప్రాంత ప్రజలకు గొప్ప శుభవార్త అన్నారు. గత 25 సంవత్సరాలనుండి బజాజ్ వాహన దారులకు విశేష సేవలు అందిస్తున్న శ్రీచక్ర బజాజ్ బైక్ షోరూం కందుకూరు వారి బ్రాంచ్ ఇప్పుడు మన గుడ్లూరులో ప్రారంభించడం హర్షణీయమన్నారు. ఈ ప్రారంభ సంతోష సమయంలో ప్రతి బజాజ్ వాహన కొనుగోలుపై రూ.3000 వరకు నగదు తగ్గిపు,రూ.1000 పెట్రోల్, ఎక్స్ట్రాఫిటింగ్స్, హెల్మెట్ ఉచితం అని షోరూం యాజమాన్యం తెలిపారు.వివరాలకు శ్రీచక్ర బజాజ్ తెట్టు రోడ్, గుడ్లూరు :7799657999 నెంబర్కు కాల్ చేయాల్సిందిగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జని గార్ల నాగ రాజు, మేకల మాలాద్రి, చెన్నారెడ్డి మహేష్, అమర మాలాద్రి పాల్గొన్నారు.

భగవాన్ వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసిన శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి దేవస్థానం వద్ద శనివారం సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నూతన పట్టు వస్త్రాల సమర్పణ దునిపూజ నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మనుబోలు కోదండరామపురం కు చెందిన ఆరూరు అనిల్ కుమార్ రెడ్డి, అనిత వ్యవహరించారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కృషి

విశాలాంధ్ర-ముత్తుకూరు : రెండు రోజుల క్రితం కురిసిన అకాల వర్షం కారణంగా రైతులు ఆరబెట్టిన ధాన్యం తడిసిపోయిందని, వాటిని కొనుగోలకు కృషి చేస్తామని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. రంగు మారిన ధాన్యం సైతం ప్రభుత్వం కొనుగోలు చేసేలా తాము సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో చేయడం జరుగుతుందన్నారు. శనివారం నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం తిరుమలమ్మ పాలెం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో రెండు రోజుల క్రితం అర్ధరాత్రి అకస్మికంగా ఉరుములతో కూడిన గాలి వాన రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటని కోత కోసి ఆరబెట్టుకొని ఉన్న తరుణంలో ఆ వర్షానికి తడవడం జరిగిందన్నారు. తడిచిన ధాన్యాన్ని మళ్లీ ఆరబెట్టుకునే తరుణంలో కూలీల కోసం అయ్యే ఖర్చు ఎక్కువ అవ్వడంతో కాస్త ఇబ్బందులు పడుతూ రైతులు మా దృష్టికి రావడం జరిగిందన్నారు. దీంతో తాను అక్కడకు వెళ్లి పరిశీలించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ద్వారా రంగు మారిన ధాన్యాన్ని ఏ విధంగా కొనుగోలు చేయాలా అనేటువంటి విషయాన్ని కూడా స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ పరంగా ఏ విధంగా ఆదుకోవాలో ఆదుకునే ప్రయత్నం చేస్తామని మనస్ఫూర్తిగా రైతులకి తెలియజేయడం, వారిలో మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్, మండల కార్యదర్శి సంధురూ శ్రీహరి, స్థానిక మండల నాయకులు చల్లా చెంచయ్య, మణి, తదితరులు పాల్గొన్నారు.